## Mulki Movement ,ముల్కీ ఉద్యమం 1952

- అరాచకమైన నిజాం యొక్క పాలన నుండి విముక్తి లభిస్తుందని హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు పోలీస్ చర్యను స్వాగతించారు.
- కానీ పోలీస్ చర్య తరువాత ఏర్పడిన మిలిటరీ పాలన (జనరల్ జె.ఎన్. చౌదరి పాలన), పౌర ప్రభుత్వ పాలన (ఎమ్.కె.వెల్లో డిపాలన) కాలంలో స్థానికేతరులను(నాన్‌ముల్కీ) వివిధ ప్రభుత్వఉద్యోగాలలోనియమించబడడం జరిగింది. దీంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు.
- 1952 మార్చిలో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికైన ప్రజా ప్రభుత్వం బూర్గుల రామకృష్ణారావు నేతృత్వంలో ఏర్పడింది. దీంతో స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయని అనుకున్నారు.
- కానీ వాస్తవంలో నాన్ ముల్కీలు నకిలీ ధృవ పత్రాలను సృష్టించి ముల్కీలుగా ఉద్యోగాలలో చేరడం వంటి విషయాలను బూర్గుల ప్రభుత్వం అరికట్టకపోవడంతో స్థానికులలో అభద్రతా భావం పెరిగింది.

### వరంగల్ లో ముల్కీ ఉద్యమం:

- వరంగల్ జిల్లాలోని డివిజనల్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ స్కూల్స్ గా పనిచేస్తున్న పార్థసారధి అనే అధికారి 1952లో దాదాపు 180 మంది టీచర్లను బదిలీ చేసి వారి స్థానంలో నాన్‌ముల్కీలను నియమించినట్లు వార్తలు ప్రచారంలో వచ్చాయి.
- స్థానికంగా ఉన్న విద్యార్థులు ఈ చర్యకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి నిర్ణయించారు.
- దీంతో పార్థసారధి యొక్క అక్రమాలపై సెంట్రల్ మిడిల్ స్కూలకు చెందిన 9 మంది ఉపాధ్యాయులు, హయగ్రీవాచారి అనే రాజకీయనాయకుడు పార్థసారధిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.
- పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులతో కలిసి 1952 జూలై 26న వరంగల్ లో ఒక కార్యాచంలో కమిటి ఏర్పాటయింది.
- 1952 ఆగస్టు నెలలో విద్యార్థులు శాంతియుతమైన ర్యాలీని నిర్వహించారు.
- 1952 ఆగస్టు 30న విద్యార్థులు తరగతులకు వెళ్ళకుండా ఉద్యమించటంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు.

### హైదరాబాద్ లో ఉద్యమం:

- ఆగసు 30న హన్మకొండ హైస్కూలు విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జ్ కు వ్యతిరేకంగా ఆగస్టు 31న హైదరాబాద్ లో సమ్మెను నిర్వహించారు.
- ఆగస్టు 31 1952న సైఫాబాద్ కాలేజీ నుండి ఆబిడ్స్ వరకు విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

- సెప్టెంబర్ 1, 1952న బక్రీద్ పండుగ కావటంతో ఎటువంటి ర్యాలీలు నిర్వహించలేదు.

**సీటి కాలేజి సంఘటన:**

- సెప్టెంబర్ 2, 1952న 'నాన్ ముల్కీ గోబ్యాక్', 'ఇడ్లీ సాంబార్ ఘర్ కో జావ్', 'స్టూడెంట్స్ యూనియన్ జిందాబాద్' వంటి నినాదాలతో విద్యార్థులు భారీస్థాయిలో ర్యాలీలు నిర్వహించారు.
- 3 సెప్టెంబర్ 1952న పోలీస్ కమిషనర్ శివకుమార్ లాల్ ఒకప్రకటన ద్వారా నిషేధిత ఆజ్ఞలను జారీచేయడంజరిగింది.
- " అయినప్పటికి సెప్టెంబర్ 3న సిటీ కాలేజ్ విద్యార్థులు ఆందోళన ప్రారంభించారు.
- సిటీ కాలేజ్ విద్యార్థుల ఆందోళనను శాంతింపజేయడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రయత్నం చేసి విఫలమయ్యారు.
- సెప్టెంబర్ 3 1952న సిటీ కాలేజ్ మరియు పత్తర్ ఘట్ ప్రాంతాలలో ముల్కీ ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరిపారు.
- మొదటిసారి కాల్పుల్లో **మహమ్మద్ ఖాసీం** అనే 22 యేండ్ల యువకుడు మరణించగా, రెండవసారి కాల్పులలో **షేక్ మహబూబ్** అనే వ్యక్తి మరణించాడు
- 1952 సెప్టెంబర్ 3న జరిగిన కాల్పులలో గాయపడి చికిత్స పొందుతున్న జమాలూద్దీన్ (40 సం||లు), రాములు (18 సం||లు) 1952, సెప్టెంబర్ 29న మరణించారు
- ప్రభుత్వ మరియు జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి రిపోర్టు ప్రకారం ఇద్దరు చనిపోయారు, కానీ అనధికార లెక్కల ప్రకారం ఇద్దరు అక్కడే మరణించగా, మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించారు.
- సెప్టెంబర్ 4న చనిపోయిన విద్యార్థుల (సెప్టెంబర్ 3న) శవాలు అప్పగించాలని విద్యార్థులు ఆందోళన చేపట్టారు.
- దాంతో శాంతిభద్రతలను సాకుగా చూపిస్తూ సెప్టెంబర్ 4, 1952న అఫ్జల్ గంజ్ ప్రాంతంలో ముల్కీ ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరిపారు.
- 1952 సెప్టెంబర్ 4 న జరిపిన కాల్పులలో నలుగురు మరణించారు.
- ప్రభుత్వ లెక్కల ప్రకారం సెప్టెంబర్ 3, 4న జరిగిన కాల్పులలో 6 మంది మరణించారు. అనధికార లెక్కల ప్రకారం 8 మంది మరణించారు .

1. మహ్మద్ ఖాసీం - వయస్సు 22 సంవత్సరాలు - ఫ్యాక్టరీ వర్కర్
2. షేక్ మహబూబ్ - వయస్సు 30 సంవత్సరాలు - రిక్షా కార్మికుడు
3. జమాలుద్దీన్ - వయస్సు 40 సంవత్సరాలు - ప్రైవేటు ఉద్యోగి
4. మహ్మద్ ఖాన్ - వయస్సు 35 సంవత్సరాలు - ప్రైవేటు ఉద్యోగి

5. రాములు - వయస్సు 18 సంవత్సరాలు - ప్రైవేటు ఉద్యోగి
6. షేక్ ముక్తార్ - వయస్సు 40 సంవత్సరాలు - ప్రైవేటు ఉద్యోగి

**1952 సెప్టెంబర్ లో ఫతేమైదా లో బహిరంగ సభ**

- ఉద్యోగాలలో ముల్కీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడు వి.డి.దేశ్ పాండే (P.D.F) ముల్కీ ఉద్యమానికి మద్దతు తెలిపారు.
- సోషలిస్టు పార్టీ నాయకుడు 'మహదేవ్ సింగ్' పోలీసుల కాల్పులను ఖండించి ముల్కి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపాడు.

- కృష్ణదేవరాయల భాషా నిలయం స్వర్ణోత్సవములు 1952 సెప్టెంబర్ లో సుల్తాన్ బజార్ లో జరిగినాయి.
- ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా 'బూర్గుల రామకృష్ణారావు' హాజరయ్యారు.
- ముల్కీ ఉద్యమకారులపై జరిగిన కాల్పులకు నిరసనగా బూర్గుల యొక్క కారును సెప్టెంబర్ 5న ఆందోళనకారులు తగులబెట్టారు.
- ఈ సంఘటన జరగడంతో స్వామి రామానంద తీర్థ విద్యార్థుల వెనకాల సంఘ విద్రోహశక్తులున్నాయని పేర్కొన్నాడు.
- ఆ తర్వాత కాలంలో ఉపఎన్నికల ప్రచారానికి వరంగల్ వెళ్ళిన రామనందతీర్థ కారుకు కూడా విద్యార్థులు నిప్పంటించారు.
- జయశంకర్ సార్ ఈ ముల్కి ఉద్యమంలో పాల్గొనడానికి హన్మకొండ నుండి హైదరాబాద్ కి వస్తున్న బస్ ను భువనగిరిలో ఆపివేశారు.

**ప్రభుత్వచర్యలు:**

- ముల్కీ ఉద్యమం యొక్క ఉధృతిని గమనించిన ప్రభుత్వం సెప్టెంబర్ 7న ముల్కీ నిబంధనల పరిశీలన కోసం ఒక మంత్రివర్గ ఉపసంఘంను నియమించింది.

ఈ మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులు :

- కొండా వెంకటరంగారెడ్డి (ఎక్సైజ్ శాఖామంత్రి)
- డా|| మెల్కోటే (ఆర్థికమంత్రి)
- ఫూల్ చంద్ గాంధీ (విద్యాశాఖ మంత్రి)

- నవాబ్ జంగ్ (పబ్లిక్ వర్క్స్ శాఖమంత్రి)
- పోలీసుల కాల్పులపై విచారణ జరిపేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జి 'పింగళి జగన్మోహనరెడ్డి' ఆధ్వర్యంలోన్యాయ విచారణ సంఘాన్ని నియమించింది.
- జస్టిస్ పింగళి జగన్మోహనరెడ్డి యొక్క ఆత్మకథ - **'ది జుడిషియరీ ఐ సర్వ్ డ్'.**
- 'ది జుడిషియరీ ఐ సర్వ్ డ్' అనే తన ఆత్మకథలో తెలంగాణ ప్రజల పట్ల ఆంధ్ర అధికారుల దుష్ప్రవర్తన వల్లనే ముల్కీ అల్లర్లు తెలంగాణ ప్రాంతమంతటా వ్యాపించాయని పేర్కొన్నాడు.

## జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి కమిటి:

- సెప్టెంబర్ 3మరియు 4 తేదీలలో జరిగిన కాల్పులపై విచారణ చేపట్టేందుకు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 5న జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగిందని పత్రికా ప్రకటన వెలువడింది.
- కమిటీ చేపట్టాల్సిన విచారణను గురించి విధి విధానాలు సవివరంగా తెలుపుతూ సెప్టెంబర్ 10 1952న ప్రభుత్వం జీవో విడుదల చేసింది.

## కమిటీ రిపోర్టు:

- మొదటిసారి అఫ్జల్ గంజ్ లో కాల్పులు జరిగినపుడు ప్రజాప్రతినిధులు మరియు నాయకులు, పోలీసు అధికారులు, పోలీసు బలగాల మధ్య సమన్వయ లోపం కొరవడింది.
- పోలీసులు సరిగా స్పందించకపోవడం మరియు ప్రజానాయకులు సరిగా కల్పించుకోకపోవడం వెరసి ఆందోళనకారులు, విద్యార్థులు చెలరేగిపోయారు.
- ఆందోళనకారులు ఎలాగైన ర్యాలీ తీయాలనే సంకల్పంతో ఉండటం, పోలీసులపై రాళ్లు రువ్వడం వలన పోలీసులు కాల్పులు జరిపారు.

## ముల్కి ఉద్యమ అనంతరం

- నాన్ ముల్కీలందరిని వెనక్కుపంపి ఆ స్థానాలలో స్థానికులను నియమించాలని విశాలాంధ్ర దినపత్రికలో పేర్కొన్న PDF నాయకులు : వి.డి.దేశ్ పాండ్ , రాజ్ బహద్దూర్ గౌడ్ ,వి.కె.ధాగే
- సెప్టెంబర్ 13న ప్రివెంటివ్ డిటెన్షన్ కింద అరెస్ట్ కాబడ్డ శాసన సభ్యుడు -సయ్యద్ అక్తర్ హుస్సేన్.
- 'సయ్యద్ అక్తర్ హుస్సేన్' ఆవాద్ అనే ఉర్దూ పత్రిక సంపాదకుడు.
- ఇతనితో పాటు అరెస్టు కాబడ్డ మరో పాత్రికేయురాలు - బేగం సాదిక్ జహన్.